క్లుప్తంగా

మహిళలకు టైలరింగ్ శిక్షణ

జె.పంగులూరు: మండల పరిధిలోని పంగులూరు మండల పరిషత్ కార్యాలయంలో గత రెండు మాసాలు నుంచి బీసీ కార్పొరేషన్, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు సంబంధించిన మహిళలు ఉచితంగా టైలరింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. 144 మంది మహిళలు శిక్షణ తీసుకుంటున్నట్లు డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ఎం. బ్రహ్మానందం తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. శిక్షణ మూడు నెలల పాటు ఉంటుందని తెలిపారు. శిక్షణ అయిపోయిన ప్రతి మహిళకు ఉచిత కుట్టు మిషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అంతేకాక షాపు ఏర్పాటు చేసుకునే మహిళలకు కార్పొరేషన్ నుంచి రూ. 2 లక్షల సబ్సిడీ లోన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు.

అగ్నిమాపక కేంద్ర నిర్మాణ పనుల పరిశీలన


నిర్మాణ పనులు పరిశీలిస్తున్న డీఎఫ్‌వో

అద్దంకి రూరల్: అద్దంకిలో అగ్నిమాపక కేంద్రం నిర్మాణ పనులను జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి (డీఎఫ్‌వో) వినయ్‌కుమార్ గురువారం సాయంత్రం పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని సూచించారు. పనులు వేగవంతంగా చేసేలే అధికారులు పర్యవేక్షించాలన్నారు. అనంతరం కార్యాలయంలో సిబ్బంది వినయ్ కుమార్‌ను సత్కరిచారు.

టీబీపై అవగాహన అవసరం



అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

చీరాల రూరల్: గతంలో టీబీ వచ్చిన తగ్గినవారు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు టీబీ పరీక్షలు చేయించుకోవాలని మరియమ్మపేటల అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిరీష సూచించారు. గురువారం మరియమ్మపేటలోని పీహెచ్‌సీలో టీబీపై అవగాహన కార్యక్రమంతో పాటు ర్యాలీ నిర్వహించారు. టీబీ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ బేబమ్మ, ఏఎన్‌ఎం కళ్యాణి, శీలమ్మ, ఆశా కార్యకర్తలు బ్యూలా, జ్యోతి, పద్మ, మనోరంజిత, షాహిన, దీవెన కుమారి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఇ- పంటలో నమోదు చేసుకోండి

బల్లికురవ: వర్షాలు కురుస్తున్నందున పత్తి, కంది, మొక్కజొన్న పెసర, మినుము సాగుచేస్తున్న రైతులు ఈ పంటలో నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి పి. శ్రీనివాసరావు గురువారం తెలిపారు. మండలంలోని 20 రైతు సేవా కేంద్రాల్లో 900 మంది రైతులకు భూసార పరీక్షలు చేశామని పరీక్షల ఆధారంగా పంటల సాగు ఎరువులు వాడాలన్నారు.
మార్టూరు: ఉపాధి హామీ శ్రామికులు తాము పనిచేసే పని ప్రదేశాల్లో నిర్దేశించిన సమయం ప్రకారం పనిచేసి పూర్తిస్థాయి కూలీ 307 రూపాయలు పొందవచ్చని మండల ఏపీఓ లక్ష్మీనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటలకు హాజరై మొదటి ఫొటోను అప్లోడ్ చేయాలని తెలిపారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోండి


కార్యక్రమంలో పోలీసు అధికారులు

చీరాల రూరల్: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసిస్తూ మంచి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని టూటౌన్ సీఐ నాగభూషణం అన్నారు. గురువారం స్థానిక మరియమ్మపేటలోని సెయింట్‌ఆన్స్ స్కూల్లో ఇన్వెస్టిట్యూర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థుల పట్ల ర్యాగింగుకు పాల్పడవద్దని, పోలీసు కేసులు నమోదవుతాయని చెప్పారు. ఈ విద్యా సంవత్సరానికి ఎన్నికైన పీపుల్ లీడర్ (స్కూలు ఎస్‌పీఎల్) కె. అశ్రీత్ రాంసెయ్, అసిస్టెంట్ ఎస్‌పీఎల్‌గా మహాలక్ష్మి, నాలుగు గ్రూపుల కెప్టెన్లు పదవీ బాధ్యతలు స్వీకరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. స్కూలు ప్రిన్సిపాల్ సిస్టర్ జీనా జేవియర్, కరస్పాండెంట్ సిస్టర్ ఎలా ట్రెసా, ఎస్సై హరిబాబు పాల్గొన్నారు.

ఏ క్షణం ఏమి జరుగునో!


బుర్లవారిపాలెంలో రెయిలింగ్ దెబ్బతిన్న వంతెన గోడ


ఇసుక మేటలు ఒరిగి ప్రమాదభరితంగా ఉన్న వాడరేవు- పచ్చమెగిలి బ్రిడ్జి

- ప్రమాదకరంగా వంతెనలు
- ఆందోళనలో తీరప్రాంత గ్రామాల ప్రజలు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

చీరాల టౌన్: తీర ప్రాంత గ్రామాలను కలుపుతూ, నిత్యం తీరప్రాంత, మండలానికి దూరంగా ఉన్న గ్రామాల ప్రజలు రాకపోకలు నిర్వహించే ప్రధాన బ్రిడ్జిలు ప్రమాదకరంగా మారాయి. ఎప్పుడు కూలుతాయో....ఏ ప్రమాదం జరుగుతుందో... తెలియని పరిస్థితి నెలకొంది. వివరాల్లోకెళితే... మండలంలోని వాడరేవు-పచ్చమొగిలి గ్రామాల మధ్య ఉన్న, బుర్లవారిపాలెం- పిట్టువారిపాలెం గ్రామాల మధ్యనున్న వంతెనలు కోతకు గురై కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఈపురుపాలెం స్ట్రయిట్‌కట్ కాలువ వాడరేవు సముద్రంలో కలిసే ప్రదేశంలో జెట్టీవద్ద ఆరు గ్రామాలను కలుపుతూ వాడరేవు-పచ్చమొగిలి గ్రామాల మధ్య వంతెనను రూ.1.10 కోట్ల నాబార్డు నిధులతో 2003లో బ్రిడ్జిని ఏర్పాటు చేశారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు ఈరెండు బ్రిడ్జీలు పిల్లర్లు కోతకు గురి కావడంతో పాటు కొద్ది భాగం కుంగిపోయింది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందేమోనని తీరప్రాంత గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. వాడరేవు- పచ్చమొగిలి మధ్య ఉన్న బ్రిడ్జి బాపట్ల జిల్లాలోని తీరప్రాంత గ్రామాలను కలుపుతుంది. చీరాల మండలంలోని వాడరేవు, పల్లెపాలెం మత్స్యకారులతో పాటు, బాపట్ల నియోజకవర్గంలోని అడివీధిపాలెం, దానవాయిపేట, పాండురంగాపురం మత్స్యకారులు ఈ బ్రిడ్జి వద్దే తమ పడవలు, బోట్లను లంగరు వేసినిలుపుదల చేస్తారు. ఈబ్రిడ్జి ప్రమాదకరంగా మారడంతో తీరప్రాంత గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అలానే బుర్లవారిపాలెంలోని బ్రిడ్జి బీటలువారి రెయిలింగ్ కూడా దెబ్బతింది. దీంతో పాటు రోడ్డు ధ్వంసం కావడంతో బ్రిడ్జి పట్టుత్వం కోల్పోయే పరిస్థితి నెలకొంది. అంతేగాక ఈ బ్రిడ్జి ఐదు గ్రామాలను కలపడంతో రాకపోకలను చేసేందుకు గ్రామస్తులు జంకుతున్నారు. రెండేళ్ల నుంచి ఈబ్రిడ్జిలు ప్రమాదకరంగా మారి తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ప్రధాన రహదారిపై ఉన్న ఈవంతెనపై గోతుల పడ్డాయి. పెను ప్రమాదాలు సంభవించి భారీగా ఆస్తి, ప్రాణ నష్టాలు జరగకముందే సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, మంత్రులు స్పందించి బ్రిడ్జిలకు మరమ్మతులు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

యూవిన్ యాప్‌పై అవగాహన


కారంచేడులో అవగాహన కల్పిస్తున్న డీఐఓ డాక్టర్ రత్నమన్మోహన్

కారంచేడు: గ్రామాల్లో చిన్నారులకు అందించే ఇమ్యూనైజేషన్ కార్యక్రమంతో పాటు, గర్భిణుల నమోదు చేసే యూ-విన్ యాప్‌లపై వైద్య సిబ్బంది పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ రీజినల్ కోఆర్డినేటర్ వై. డానియేలు అన్నారు. గురువారం మండల కేంద్రమైన కారంచేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కారంచేడు, స్వర్ణ, దగ్గుబాడు, పర్చూరు పీహెచ్‌సీల వైద్య సిబ్బందికి యూ-విన్ యాప్‌ల నిర్వహణపై ఒక్క రోజు శిక్షణనందించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి బుధవారం, శనివారం ఇమ్యునైజేషన్‌కు సంబంధించి పూర్తి వివరాలను నమోదు చేయాల్సి ఉందన్నారు. చిన్నబిడ్డలకు వేసే వ్యాక్సిన్‌లు, గర్భిణుల నమోదులు, టీకాల వివరాలు వంటివి ఎప్పటికప్పుడు నమోదు చేయాలో వివరించారు. బాపట్ల జిల్లా ఇమ్యూనేషన్ ఆఫీసర్ డాక్టర్ రత్నమన్మోహన్ మాట్లాడుతూ గర్భిణుల నమోదులో లక్ష్యాలను సాధించాలన్నారు. ఎన్‌సీడీ-సీడీ సర్వేలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఎస్టీ ఏరియాల్లో సికిల్ సెల్ పరీక్షలను కూడా త్వరగా పూర్తి చేయాలని కోరారు. స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ గోరంట్ల సురేష్‌బాబు, డాక్టర్ పృథ్వీరాజ్, స్వర్ణ, దగ్గుబాడు, పర్చూరు వైద్యాధికారులు డాక్టర్ హస్మప్రియ, డాక్టర్ లక్ష్మీహరిత, డాక్టర్ సాయిప్రియ, సూపర్‌వైజర్లు డి. శ్రీనివాసరావు, మాధురీ సిఫోరా, శారమ్మ, నాలుగు పీహెచ్‌సీల ఏఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శుద్ధమైన నీరు అందించాలి


కారంచేడులో తాగునీటి శాంపిల్స్ పరిశీలిస్తున్న ఈఓపీఆర్డీ కృష్ణ

కారంచేడు: ప్రతి గ్రామంలో చెరువుల నుంచి అందించే తాగునీటిని సరైన రీతిలో ఫిల్టర్ చేసి శుద్ధి చేసి ప్రజలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని కారంచేడు ఇన్‌చార్జ్ ఈఓపీఆర్డీ ఎల్‌కే కృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రమై కారంచేడు గ్రామంలోని మూడు చెరువులను ఆయన ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లతో కలిసి పరిశీలించారు. చెరువుల్లోని నీటిని ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయించి, ఫిల్టర్‌ల ద్వారా శుద్ధి చేసిన తరువాతనే వాటిని పైపుల ద్వార సరఫరా చేయాల్సి ఉందన్నారు. అందుకు చెరువుల నుంచి నీటి సేకరించి ఎప్పటికప్పుడు ల్యాబ్ పరీక్షలు చేయించాలన్నారు. అపరిశుభ్రమైన వాతావరణంలో ఉండే నీటిని తాగడం వలన డయేరియా వ్యాపించే అవకాశాలున్నాయన్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు కుమార్, జయరాజు ఉన్నారు.

మాదక ద్రవ్యాలకు బానిసలు కావొద్దు


సంతమాగులూరులో మానవహారం


ముప్పవరంలో మానవ హారం నిర్వహించిన ఎస్సై వినోద్‌బాబు


నూతలపాడులో నిషా ముక్త భారత్ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు


పర్చూరులో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు


ఇంకొల్లులో మానవహారం నిర్వహిస్తున్న పోలీసులు, విద్యార్థులు

చినగంజాం: విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు బానిసలు కావొద్దు అని చినగంజాం ఎస్‌ఐ శీలం రమేష్ అన్నారు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం.. అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని చినగంజాంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పోలీస్ సిబ్బంది, విద్యార్థులు చినగంజాంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక రంగా సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేసి, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజలకు, విద్యార్థులకు, యువతకు మాదక ద్రవ్యాలు సేవించడం వలన కలిగే అనర్థాలను గురించి వివరించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

చీరాల టౌన్: విద్యార్థి దశ నుంచే మాదక ద్రవ్యాల వినియోగం, రవాణాకు అడ్డుకట్ట వేసేలా అవగాహన కలిగి ఉండాలని కొత్తపట్నం మెరైన్ సీఐ సాంబశివరావు సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండలంలోని వాడరేవు గ్రామంలో మెరైన్ పోలీసుల ఆధ్వర్యంలో గ్రామస్తులకు, హైస్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సు, గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మెరైన్ సీఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వలన జీవితం అంధకారం అవుతుందని, వీటికి దూరంగా ఉండాలన్నారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు అమ్మకాలు, వినియోగం చేస్తుంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. హైస్కూల్ హెచ్‌ఎం శ్రీనివాసరావు, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కారంచేడు: మాదక ద్రవ్యాలు లేని సమసమాజాన్ని నిర్మిద్దామని ఎస్‌ఐ వి. వెంకట్రావు అన్నారు. గురువారం కారంచేడు మోడల్ స్కూల్ వద్ద ప్రతిజ్ఞ చేయించారు. సీటీ కల్చర్ పేరుతో యువత మోడ్రన్‌గా ఆలోచిస్తూ తమ జీవితాలను చీకటి చేసుకుంటున్నారన్నారు. ఎంఈఓ మొలబంటి వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం సరోజిని, పావులూరి శ్రీనివాసరావు, సీహెచ్ మహాలక్ష్మమ్మ, పద్మావతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మేదరమెట్ల: మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని ఏర్పాటు చేసుకుందాం అని అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు అన్నారు. కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల, రావినూతల గ్రామాల్లో పోలీసులు అవగాహన ర్యాలీలు, మానవహారాలను ఏర్పాటు చేశారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బీవీసాగర్, ఎస్‌ఐ మహ్మద్ రఫీ పాల్గొన్నారు.

పర్చూరు(చినగంజాం): స్థానిక జూనియర్ కాలేజీ నుండి పలువురు విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. స్థానిక బొమ్మల సెంటర్ నందు మానవ హారంగా ఏర్పడి అందరికీ మాదక ద్రవ్యాల వలన కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు.

పర్చూరు(చినగంజాం): పర్చూరు మండలం నూతలపాడులో అంగన్‌వాడీ ఆధ్వర్యంలో నిషాముక్త భారత్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మాదక ద్రవ్యాలు నివారిద్దాం అని మానవహారం ఏర్పడి ప్రతిజ్ఞ నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సునంద, కార్యకర్తలు మాధవి, సుభాషిణి, రత్నకుమారి, సునీత, క్రాంతి కుమారి, కృష్ణకుమారి, సువర్ణ, విజ్ఞాన్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మేదరమెట్ల సెంటర్‌లో మానవహారాన్ని ఏర్పాటు చేసిన విద్యార్థులు


చినగంజాంలో మానవహారం నిర్వహిస్తున్న పోలీసులు, విద్యార్థులు


అద్దంకి: ర్యాలీలో మాట్లాడుతున్న సీఐ

సంతమాగులూరు(అద్దంకి): డ్రగ్స్ వినియోగంతో యువత జీవితం నాశనం అవుతుందని సంతమాగులూరు సీఐ కె. వెంకటారావు అన్నారు. ప్రపంచ యాంటీ డ్రగ్స్ దినోత్సవ సందర్భంగా గురువారం స్టేషన్ నుంచి ర్యాలీ నిర్వహించి మానవ హారం ఏర్పాటు చేశారు. సంతమాగులూరు జిల్లా పరిషత్ పాఠశాల, బాలాజీ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

మార్టూరు: మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని పర్చూరు సీడీపీఓ సుభద్ర అన్నారు. ఇసుక దర్శి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మాట్లాడారు. హర్షిణి విద్యా సంస్థకు చెందిన వందలాది మంది విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు.

పర్చూరు(చినగంజాం): మాదక ద్రవ్యాల రహిత సమాజం కోసం అందరం కృషి చేద్దామని ఉప్పుటూరు హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ అన్నారు. విద్యార్థులతో కలిసి మానవ హారం నిర్వహించారు.

వేటపాలెం: గ్రామాల్లో మాదక ద్రవ్యాల నిర్మూలకు గ్రామ స్థాయి అధికారులు కృషి చేయాలని ఎంపీడీఓ ఎం. రాజేష్ బాబు పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ సమావేశం హాల్లో సమావేశం నిర్వహించారు. ఈఓపీఆర్డీ ఎం. శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇంకొల్లు(చినగంజాం): ఇంకొల్లులో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోలీసులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సీఐ వైవీ రమణయ్య, ఎస్‌ఐ జి. సురేష్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులచే భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించారు.

అద్దంకి రూరల్: స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి భవాని సెంటర్ కూడలి వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

జె.పంగులూరు: మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండి, భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలని, భవిష్యత్తులో మంచిగా ఉండాలని ఎస్సై వినోద్ బాబు అన్నారు.

ముప్పవరం జిల్లా పరిషత్ ఎండేడ్ పాఠశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేఖ దినోత్సవం కార్యక్రమం గురువారం జరిగింది.

చీరాల అర్బన్: డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా అడుగులు వేయాలని, ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆర్డీఓ టి.చంద్రశేఖర్ నాయుడు అన్నారు. గురువారం చీరాల వన్ టౌన్ పోలీస్‌లు, విద్యార్థులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ డి.శివసుబ్రహ్మణ్యం, తహసీల్దార్ గోపీకృష్ణ, ఎంఈఓ-1 పి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎంఈఓ-2 పి.సుధారాణి పాల్గొన్నారు. సెయింట్ ఆన్స్ స్కూల్‌లో మాదక ద్రవ్యాల నిర్మూలన గురించి టూటౌన్ సీఐ నాగభూషణం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.


కారంచేడులో ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


చీరాల ర్యాలీలో ఆర్డీఓ చంద్రశేఖర్‌నాయుడు


వేటపాలెం: మాట్లాడుతున్న ఎంపీడీఓ రాజేష్ బాబు


వాడరేవులో ర్యాలీ చేస్తున్న మెరైన్ సీఐ, ఉపాధ్యాయులు, ఐసీడీఎస్ సిబ్బంది


ఇసుక దర్శి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

ఉత్తమ సేవలకు సత్కారం

జె.పంగులూరు: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ వెంకటమురళి కృష్ణ చేతుల మీదగా ప్రశంసపత్రం అందజేశారు. మండలంలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు గాను కలెక్టర్ జె. వెంకటమురళి తహసీల్దార్ సింగారావును అభినందించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సాలువా కప్పి సన్మానించారు. అంతేకాక రెడ్ క్రాస్ సభ్యత్వం నమోదుకు అడిగిన వెంటనే స్పందిచి సభ్యులుగా చేరిన ప్రతి ఒక్కరికి తహసీల్దార్ సింగారావు కృతజ్ఞతలు తెలియజేశారు.

అద్దంకి: మండల ఎంఈవో టూగా పనిచేస్తూ ఈ నెల 30న పదవీ విరమణ చేయబోతున్న బూదాటి సుధాకర్‌కు సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం ఉపాధ్యాయునిగా ప్రధానోపాధ్యాయునిగా, ఎంఈవోగా పదవీ బాధ్యతలు నిర్వహించి నిబద్ధతతో పని చేశారని కొనియాడారు ఆయన సేవలు మరువలేనవని, ఆయన బాటలో అందరూ నడవాలని సూచించారు. అనంతరం ఎంఈఓను పూలమాలతో సన్మానించారు. మండల సీఆర్పీలు రమేశ్, శంకర్రావు, కృపారావు, సుబ్బయ్య, ఐఈఆర్‌పీలు పాల్గొన్నారు.

చినగంజాం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సన్మానించారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో బదిలీ అయిన హెచ్‌ఎం డి. రత్నకుమారి, మాథ్స్ అసిస్టెంట్‌లు కె. శ్రీనివాసరావు, శ్రీనివాస దీక్షితులు, సూర్యనారాయణ, తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఎస్ఎస్ ఉపాధ్యాయులు షణ్ముఖి, ఇంగ్లిషు ఉపాధ్యాయులు షేక్ నాజర్‌వలిని పాఠశాల తరఫున ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారంతా పాఠశాలలో తమ అనుభవాలను పంచుకున్నారు. వారి స్థానంలో పాఠశాలకు వచ్చి చేరిన ఉపాధ్యాయులను ఘనంగా ఆహ్వానం పలికారు. దాంతో పాటు పాఠశాలలో ఇటీవల ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించిన సాహితి, జ్ఞానేశ్వరి, సమీరలను ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు. హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యా సిబ్బంది ఎస్. నరసింహారావు, సుబ్బారావు, కుమార్, కోటిరెడ్డి, సుధాకర్, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు(చినగంజాం): పర్చూరు తహసీల్దార్ బ్రహ్మయ్యకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవార్డు లభించింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో అత్యధికంగా 108 మందిని సభ్యులుగా చేర్పించినందుకు ఆయనకు ఈ అవార్డు దక్కినట్లు ఆయన తెలిపారు. గురువారం బాపట్లలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ వెంకట మురళి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పలువులు కార్యాలయ సిబ్బంది బ్రహ్మయ్యను స్వయంగా కలిసి అభినందనలు తెలియజేశారు. కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకోవడం సంతోషంగా బ్రహ్మయ్య తెలిపారు.

నీటి తీరువా వసూళ్లు వేగవంతం చేయండి

చీరాల టౌన్: గ్రామాల్లో ఉన్న పంట పొలాలకు సంబంధించిన నీటి తీరువా వసూళ్లను నెలాఖరు కల్లా పూర్తి చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను నిర్ణీత సమయంలోగా విచారించి పరిష్కరించాలని తహసీల్దార్ కుర్రా గోపీకృష్ణ సూచించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ, పట్టణ రెవెన్యూ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లోన్న వ్యవసాయ భూములకు సంబంధించి నీటి తీరువా రూ.46 లక్షలు వసూళ్లు లక్ష్యంగా గ్రామ రెవెన్యూ అధికారులు పని చేయాలన్నారు. రైతుల నుంచి విధిగా నీటి తీరువాను వీఆర్వోలు సక్రమంగా వసూళ్లు చేసి నగదును బ్యాంకులో జమ చేయాలని కోరారు. అలానే ప్రజలకు సత్వరంగా ప్రభుత్వ సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో, సచివాలయాల్లో పనిచేసే వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉండటంతో పాటు అర్జీలను త్వరగా విచారించాలన్నారు. సమావేశంలో ఆర్ఐలు శేఖర్, సత్యం, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

నేటి నుంచి ఇంటి వద్దకే రేషన్

జె.పంగులూరు: మండల పరిధిలోని చౌక దుకాణాలకు సంబంధించి డీలర్లు వారి పరిధిలోని వృద్ధులకు, వికలాంగులకు నేటి నుంచి రేషన్ పంపిణీ వారి ఇంటివద్దనే పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ పి. సింగరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సింగారావు మాట్లాడుతూ 65 సంవత్సరాలపై బడిన వృద్ధులకు, వికలాంగులకు, మంచంలో ఉన్న రేషన్ కార్డు లబ్ధిదారులకు ఇంటివద్దనే ముందుగానే పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు జూలై నెలకు సంబంధించి 26 నుంచి 30వ తేదీ వరకు ఒక నెల ముందే రేషన్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
చీరాల డివిజన్
90101 55593 (చీరాల)
Office mail : sakshiongads@gmail.com